జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 12 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

# పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై గోడప్రతిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక మహిళా సాధికారత కేంద్రం ఖమ్మం జిల్లా అధ్వా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై అవ గాహనకు రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో

మిగతా 2 లో...






## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు

# సమన్వయంతో పని చేయాలి

- కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్
- ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి
- ప్రజలకు సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను రెగ్యులర్ గా పరీక్ష చేయాలి
- ప్రధానమంత్రి కృషి సంచయి యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై), జల్ జీవన్ మిషన్ (జె.జె.ఎం) ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధి కారులతో సమీక్షించారు.ఖమ్మం జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై. క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ సంజీత్ మాట్లాడుతూ చివరి

మిగతా 2 లో...



# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు.ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్నగది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్‌బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టంతో రైతులకు వరం

- ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి జూన్11(ప్రజాజ్యోతి):** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తయారు చేసిన భూభారతి చట్టం రైతులకు వరంగా ఉంటుందని,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని తుంబురు గ్రామంలో రైతు సదస్సులు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఆమె హాజరై

మిగతా 2 లో...

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడి యశోద ఆసుపత్రి సోమాజిగూడ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ రరెడ్డిని బీఆర్ ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని

మిగతా 2 లో...



## మూతపడిన పాఠశాల పునః ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య
- పది ఫలితాలల్లో ప్రభుత్వ పాఠశాలలే మెరుగు
- మూతబడిన ప్రభుత్వ బడుల పునరాభివృద్ధికి10 లక్షలు మంజూరు

**కల్లూరు, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అ ందిస్తున్నామ ని, ప్రజ లు, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి మూతబడుతున్న ప్రభుత్వ బడుల అభివృద్ధికి సహకరించాలని

మిగతా 2 లో...



## పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై గోడప్రతిని ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి...)

కలిసి అవిష్కరించారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసే ఫిర్యాదుల స్వీకరణ పెట్టెలను కలెక్టర్ పరిశీలించారు. మహిళాల భద్రత కోసం లైంగిక వేదింపుల చట్టం పోషకాలు(ప్రివేన్షన్ అఫ్ సెక్సువల్ హరస్మెంట్) యాక్ట్ మహిళలు పనిచేసే ప్రదేశంలో మగవారు అనుచితంగా ప్రవర్తించడం, లైంగిక దాడులు, అవాంచనీయ, అసాంఘిక ప్రవర్తన ద్వారా వేధించిన వారి పట్ల ఈ చట్టం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. మహిళలఫిర్యాదుల కోసం కలెక్టరేట్ గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని టాయిలెట్ల వద్ద ఫిర్యాదు స్వీకరణ పెట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. హెల్ప్ లైన్ 181 నెంబర్ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టంతో రైతులకు వరం

(మొదటి పేజీ తరువాయి...)

అనంతరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కష్టపడి, పెద్ద పెద్ద, మేధావులు సలహాలు తీసుకొని, భూభారతి చట్టాన్ని తయారు చేశారని, గతంలో ధరణి ఏ మాత్రం రైతులకు ఉపయోగపడలేదని ఇప్పటికీ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నిటిని చూసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులు ఎంతో కష్టపడి చట్టాన్ని రూపు దిద్దారు అని అన్నారు. ప్రతి రైతు తమ భూమి సమస్య తాసిల్దార్ కార్యాలయంలో పరిష్కరించుకోవాలని, అక్కడ వీలుపడకపోతే ఆర్డీవో ఆఫీస్ లో తెలుసుకోవాలని, అక్కడ వీలుపడకపోతే కలెక్టర్ కార్యాలయంలో తెలుసుకోవచ్చని, లేదంటే నా దగ్గరికి వచ్చిన సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం ఆమెను సొసైటీ కార్యాలయం సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేందర్ గౌడ్,తాసిల్దార్ సత్యనారాయణ, డిటి శివ, ఆర్ఐ జానీ మియా, సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి,సీఈవో రత్నం, బంగారు రాజు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

(మొదటి పేజీ తరువాయి...)

మాజీ ఎంపీ నామ అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. పల్లాను పరామర్శించిన వారిలో ఏనుగుల రాకేష్ రెడ్డి, తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీలు ఇంటూరి శేఖర్, వరప్రసాద్, బీఆర్ ఎస్ నాయకులు మల్లిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

## చిన్నారుల సహజ హక్కులను హరించి, శ్రమను దోపిడీచేయడం నేరం

- దక్షిణాది రాష్ట్రాల్లో క్రై 3 రోజుల క్యాంపెయిన్ క్రై సంస్థ



**బోనకల్, జూన్ 11, (ప్రజాజ్యోతి):** దక్షిణ భారత రాష్ట్రాలలోని తన ప్రాజెక్ట్ ప్రాంతాలలో క్రై క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైన సమాచారం ప్రకారం.. 6 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో సుమారు 16% మంది పూర్తి సమయం లేదా పాక్షిక సమయం పనులు చేస్తున్నారు. ఇది వారి విద్య, రక్షణ హక్కులను హరించడమేనని చైల్డ్ రైట్స్ అండ్ యు స్వచ్ఛంద సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్, జూన్ 10, 2025: ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా క్రై – చైల్డ్ రైట్స్ అండ్ యు "పిల్లలను పనిలో పెట్టుకోవడం.. వారికి సాయం చేయడం కాదు" అనే నినాదంతో ఈ నెల 10వ తేదీ నుండి మూడు రోజుల క్యాంపెయిన్ ప్రారంభించింది. 'ఇబ్బందుల్లో ఉన్న చిన్నారులకు ఉపాధి కల్పించడం ద్వారా వారికి సాయం చేస్తున్నామనే భావన సరికాదని, నిజానికి అలా పనిలో పెట్టుకోవడం చిన్నారుల సహజ హక్కులను హరించి, వారిని దోపిడీకి గురిచేయడమేనని చెప్తూ.. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 16 జిల్లాలు 350 గ్రామాలలో క్రై ఈ క్యాంపె యిన్ నిర్వహిస్తోంది. బాలకార్మికత దుష్ప్రభావాలపై అవగాహన పెంచడం, చిన్నారులను సాధికారం చేయడం, ప్రస్తుతం పని చేస్తున్న పిల్లలను గుర్తించడం, ప్రభుత్వ యంత్రాంగాల సహకారంతో వారిని రక్షించడం, అలాగే బాలకార్మికతను నివారించడానికి స్థానిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై ఈ క్యాంపెయిన్ దృష్టి కేంద్రీకరించింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ముత్తారపు కరుణ, ఎస్కే లాల్ బి, గ్రామ ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సరఫరా చేసే నీటి నాణ్యత చాలా బాగా ఉందని, రెగ్యులర్ గా శుద్ధి చేసిన త్రాగునీరు ప్రజల ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నందుకు వారు కూడా చాలా సంతోషంగా ఉండటం గమనించామని అన్నారు.ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, ప్రజలకు సరఫరా చేసే మంచినీటి నాణ్యత ను గ్రామ పంచాయతీ పరిధిలో రెగ్యులర్ గా పరీక్ష చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చివరి ఇంటి వరకు త్రాగు నీటి సరఫరా అవుతుందా, అక్కడ నీటి నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలు గ్రామపంచాయతీ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు.ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తయారు చేసిన డిపిఆర్ లక్ష్యాల ప్రకారం ఆయకట్టుకు సాగునీరు అందుతుందా లేదా పరిశీలించాలని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు వచ్చిన అదనపు ఆదాయం, సాగు పద్ధతులలో మార్పు, మారిన పంటలు వంటి అంశాలపై స్టడీ చేసి రిపోర్టు అందించాలని ఆయన సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో నీటిపారుదల ప్రాజెక్టు సాగునీరు సరఫరా కోసం పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందని, కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనలు అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 7 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమికి గాను, 4.5 లక్షల ఎకరాలకు నీటి పారుదల వ్యవస్థ క్రింద ఆయకట్టు ఉందని అన్నారు. సన్న రకం వడ్ల సాగుకు ప్రభుత్వం బోనస్ ఇస్తున్న నేపథ్యంలో వరి పంట విస్తీర్ణం పెరుగుతున్నదని అన్నారు.ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గత ఏడాది 5 వేల ఎకరాల నుంచి 35 వేల ఎకరాలకు పెరిగిందని, జిల్లాలో 3 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో స్టోరేజ్ వాటర్ లేవని, కేవలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు, నూతన ఆయకట్టు సృష్టించేందుకు ప్రస్తుతం గోదావరిపై సీతారామ ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్నాయని అన్నారు.గత ఏడాది వచ్చిన వరదల కారణంగా మారుమూల ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ కొంత మేరకు దెబ్బ తినడంతో లోకల్ సోర్స్ ద్వారా అక్కడ త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా 60 జనావాసాలకు అవసరం మేరకు త్రాగునీటి సరఫరా చేయలేకపోతున్న కారణంగా ఆ ప్రాంతాల్లో లోకల్ సోర్స్ వాడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సి.జి.డబ్ల్యూ.బి. టెక్నికల్ అధికారి టి. మాధవ్, సి.డబ్ల్యు.సి. టెక్నికల్ అధికారి రూపేష్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి. రమేష్ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శివధర్మ తేజ, మిషన్ భగీరథ ఎస్.ఈ. శేఖర్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, మిషన్ భగీరథ,వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన పాఠశాల పునః ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

(మొదటి పేజీ తరువాయి...)

శుక్రవారం మండల పరిధిలోని మూతబడిన మూడు ప్రభుత్వ బడులను ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఓబులరావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని,ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు.సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలంటే విద్య ఒకటే మార్గమని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలున్నాయని,ప్రస్తుతం మూతబడిన పాఠశాలల పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తున్నామని ఉపాధ్యాయులకు సరైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రహరీ,టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని చెప్పారు.ప్రైవేటు పాఠశాలలు ఏర్పడక ముందు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి,గొప్ప స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు.గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే,ప్రైవేట్ పాఠశాలల్లో కేవలం 91 శాతం అని,ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని విద్యార్థిని,విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తూ మంచి ఫలితాలు సాధించడానికి వారి అనుభవం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో వచ్చిన పిల్లలకు మంచి విద్యను అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. అనంతరం మండలంలో మూతబడి పునఃప్రారంభించుకున్న పాయాపూర్,లక్ష్మీపురం,ఓబుల రావు బంజర పాఠశాలల మౌలిక సదుపాయాల కోసం 10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్,పాఠ్య పుస్తకాలు,పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ,కల్లూరు ఆర్డీఓ ఎల్ రాజేందర్ గౌడ్ ,ఎమ్మార్వో పులి సాంబశివుడు,ఎంపీడీఓ చంద్రశేఖర్,ఎం ఈ ఓ పి నివేదిత, సిడిపిఓ సిహెచ్ నిర్మల జ్యోతి, సూపర్వైజర్ సుజాత,అంగన్వాడీ టీచర్ ఐ.వరలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



**పాలేరు జూన్ 11 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సహాయ వ్యవసాయ సంచలకు సరిత , కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి ఎస్ఐలు నాగరాజు ,దివ్యశ్రీ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును మరియు ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు . గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధించిన బిటి 3 లేదా ఎసిచ్. ఎస్. ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం కుసుమంచి రెవిన్యూలోని లోక్య తండా గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా పత్తి విత్తుతున్న వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య గారు సందర్శించి , భూమిలో తగిన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలను పెట్టాలని సూచించారు. కలుపు యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య , ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

# 30 నెలలు నిండిన పిల్లలను అంగన్వాడీలకు పంపించండి సూపర్వైజర్ సంధ్యారాణి

- **గృహ సందర్శనల ద్వారా అమ్మ మాట అంగన్వాడి బడిబాట**



**కల్లూరు జూన్11(ప్రజా జ్యోతి) :** 30 నెలలు దాటిన పిల్లలను ప్రభుత్వాన్ని ఇస్తున్న ఉచిత విద్య అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్యారాణి బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గృహ సందర్శనల ద్వారా అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్1,2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆధునిక పద్ధతిలో విద్యాబోధన జరుగుతుందని, 30 నెలలు నిండిన పిల్లలందరినీ కేంద్రాలకు పంపించి ఐసిడిఎస్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. గృహ సందర్శనం ద్వారా చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు,విద్యాబోధన, చిన్నారులకు అందిస్తున్న పోషకఆహారం గురించి వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు శ్రీలక్ష్మి,విజయలక్ష్మి, ఆయాలు సుజాత,కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కోటగుట్టుపై వెలసిన స్వయంభు మైసమ్మ ఆలయం

- **ఆలయాన్ని సందర్శించిన ట్రస్ట్ చైర్మన్**



**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటగుట్టపై సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం రాజులు పాలించిన కోట, ఈ ప్రాంతంలో పురాతన కోట మైసమ్మ అమ్మవారూ స్వయం భూమాతగా వెలిశారు. ఆనాటి రాజులు, ప్రజలు ఈ స్వయం భూమాత కోట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించేవారు అని ఉసిరికాయపెల్లి ప్రాంత ప్రజలు వారి పూర్వికులు ద్వారా తెలుసుకున్నామ న్నారు. ఈ పురాతన ఆలయానికి ఇల్లందు ఉసిరికాయలపల్లి ప్రాంతాల్లో గల మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని సందర్శించుకుని ఇటీవల కాలంలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయ పరిసరాలలో పురాతన బావి కలదు. ఈ ఆలయ విశేషాలను తెలుసుకొనే క్రమంలో పరస ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు కాలిబాటన రెండు రోజుల క్రితం పర్యటించారు.ఆనాటి కోటలో ఉన్న రహదారి ఆనమాలు ఉన్నాయి, అదేవిధంగా ఈ ప్రాంతంలో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే పరిసరాలు ఉన్నందున ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం టీచర్ బీ.కల్పన సూచించారు. రాజేశ్వరపురం లో బుధవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ను నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రుల తో సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్ల ను సందర్శించి కేంద్రాలలో చేరాలని కోరుతున్నట్లు తెలిపారు. 5 ఏళ్లు దాటిన చిన్నారులను పాఠశాలలో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. గువ్వలగూడెం లో ఏసీడీపీవో రత్నకుమారి, సూపర్వైజర్ నాగమణి, టీచర్లు పుష్ప, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే ఉత్తమ ఫలితాలు

- **కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయ కుమారి**




**కారేపల్లి,జూన్ 11, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ కళాశాలలోనే ఉత్తమ ఫలితాలు వస్తున్నా యని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అన్నారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోనే ఇంటర్మీడియట్లో అత్యధిక ప్రవేశాలు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అయి నందున సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు జిల్లా లోనే అత్యధిక (110) ప్రవేశాలు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొందినందుకుగాను ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్,ఖమ్మం జిల్లా డిఐఈఓ రవిబాబు అభినందించారని తెలిపారు.గతంతో పోలిస్తే ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగా యని, విద్యార్థులకు,తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలపై నమ్మకం ఏర్పడిందని అన్నారు.ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు.ఉపాధ్యాయులు నిరంతరం ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధను కనపరిచి,మంచి క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాన్ని తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో సైతం ప్రత్యేక ప్రణాళికతో ముం దుకు వెళ్తున్నాము,పరీక్షల సమయంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబరు స్తూ,ఒత్తిడిని తట్టుకునే విధంగా విరామ సమయాల్లో స్నాక్స్,రాగి జావా లాంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.తమ ఉపాధ్యాయులు అడ్మిషన్ల సమయంలో పిల్లల తల్లిదండ్రులతో ఎలాంటి ఒప్పందం తో తమ కళాశాలలో ప్రవేశం పొందుతారో,ఆ విద్యార్థి కి చివరి వరకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించుటలో తమ బాధ్యతను నెరవేరుస్తామని అన్నారు.ఇంకా ఎవరైనా అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు ఉంటే కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## అన్నారుగూడెంలో అమ్మఒడి బడిబాట కార్యక్రమం



**తల్లాడ, జూన్ 11 ( ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అమ్మవడి, బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్స్, డాక్టర్ గోపి, పంచాయతీ సిబ్బంది, ప్రిస్కూల్ పిల్లలు, తల్లులతో 3 నుండీ 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ లో చేర్పించాలి, 5సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రైమరీ స్కూల్ లో చేర్పించాలని పురవిధులలో ర్యాలీ చేసి, 3–5 పిల్లల తల్లీదండ్రులతో గృహసందర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజార్ సత్యవతి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.


## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన యస్.బి.ఐ.టి.



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రకృతి వైపరీత్యం వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి షేక్ షరీఫ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశా రు. గత సంవత్సరం ఖమ్మం ను ముంచెత్తిన వరదలలో కూసుమంచి మండ లం పాలేరు నాయకనూడెం వద్ద కళాశాల విద్యార్థి షరీఫ్ తల్లిదండ్రులైన షేక్ యాకూబ్,షేక్ సైదాభీ ఇద్దరూ మృతి చెందటంతో ఒంటరిగా మిగిలిన విద్యా ర్థి చదువులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును బుధవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఓదార్చి,కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడు గా ఉంటుందని తెలియజేశారు.ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పో కుండా ధైర్యాన్ని ఇవ్వడానికి ఇటువంటి ఆలోచన చేసినట్లు కళాశాల ప్రిన్సిప ల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి

- **పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్.**



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి :** గురుకుల పాఠశాలలో చేరే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను బుధవా రం ఆకస్మికంగా తనీఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణ అంతా కలియ తిరిగారు. అడ్మిషన్ల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థులు గురుకులం లోకి వచ్చే సమయం కు అన్ని సిద్ధంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు. శానిటేషన్, వంటలు, కూరగాయల కు సంబంధించిన కమిటీ సమావేశాలు నిర్వహించి తగిన చర్య లు తీసుకోవాలని ఆదేశించారు.మోనూ లో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. గురుకులాలలో ఉంటున్న విద్యార్థులకు ఇంట్లోనే ఉన్నట్లు భావన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యర్రయ్య, గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీలత పాల్గొన్నారు.

## ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడం పై శిక్షణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవ డంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరం లో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యం లో శిక్షణ అందించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్నవనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలి

- ప్రతిభ చూపిన వారికి సన్మానాలు చేస్తాం



**నేలకొండపల్లి, జూన్ 11 ప్రజా జ్యోతి :**విద్యార్థుల ప్రవేశాల సంఖ్య ను పెంచాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజనం వర్కర్స్, స్వచ్ఛ మిత్ర లకు బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రభుత్వ పాఠశాల సంఖ్య ను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు సమిష్టి కృషి అవసరం ఉన్నారు. ఎక్కువగా విద్యార్థులను చేర్పించిన వారిని గుర్తించి సన్మానం చేస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా విద్యార్థులకు రుచికరమైన భోజనం ను అందించిన ఏజెన్సీ లకు, అదే విధంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచిన స్వచ్ఛ ' మిత్ర లకు ఆగస్టు 15 న ఘనంగా సన్మానం చేస్తామని అన్నారు. విధుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీఆర్పీలు ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, స్వీపర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

- ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి




**సత్తుపల్లి జూన్11 (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రభు త్వబాలి కల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు అడ్మిషన్స్ ప్రారంభం అవు తున్నా యని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాస్ ఐన విద్యార్థినిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు, ప్రతి సంవత్సరం స్టేట్ ర్యాంక్స్, అత్యధిక మర్క్స్ సాదిస్తున్న విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ డా " బి. భాగ్యలక్ష్మి మరియు స్టాఫ్ అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆ తరు వాత చదివే బిటెక్ కోర్స్ పూర్తిగా ఉచితంగా ఉంటుందని,తల్లి దండ్రుల కు,విద్యా ర్థులకు ఇంటింటికి తిరిగి ప్రిన్సిపాల్, స్టాఫ్ అవగాహనా కల్పిస్తూ అడ్మి షన్స్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఆమె మా ట్లా డుతూకళాశా ల ప్రత్యేకతలుఎం పిసి, బై పిసి, సి ఇసి,హెచ్ ఇ సి,అన్ని గ్రూ ప్స్ తెలుగు మరి యు ఇంగ్లీష్ మీడియాల్లో ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యా పక బృందం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణి, ఉపకార వేతనాలు, ఉచిత హాస్ట ల్ వసతి అదునతన లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్, ప్రతిరోజు మెడిటే షన్ క్లాసులు, ప్రతినెల పర్సనలిటీ డవలప్మెంట్ క్లాసులు, విద్యార్థినిలకు వైద్య పరీ క్షలు, మినరల్ వాటర్ సౌకర్యంఉచిత ఎం సెట్ కోచింగ్ ఇన్ని సౌకర్యాలు వున్నా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు చెరగలరని ఆమె తెలిపేరు.

## టిజి-ఈసెట్ 2025 కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక తెలంగాణ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట (TGECET-2025) ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదలైనదని,ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 14నుండి 18వరకు మొదటి విడత కౌన్సెలింగ్ కు హాజరయ్యే విద్యార్థులు స్లాట్ బుకింగ్ చేసుకున్న అభ్యర్థులకు 17 నుంచి 19వరకు తమ కళాశాల ప్రాంగణంలో సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని తెలిపారు.వెబ్ఆప్షన్స్ 17నుండి21వతేదీ వరకు ఇవ్వాలని వెల్లడించారు. సీట్ల ప్రకటన 25న జరుగుతుందని తెలిపారు.ఇతర వివరాలకు కళాశాల సహాయ కేంద్రం లో సంప్రదించాలని సూచించారు.

# టూ వీలర్ పై బడి బాట ప్రచార కార్యక్రమం

- ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక టూ వీలర్ వాహనంపై బడిబాట కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్న కల్లూరు మండలం చెన్నూరు గ్రామ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు.బుధవారం కల్లూరు మండలం ఓబుల్ రావు బంజర గ్రామంలో పర్యటించి మూతబడిన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పునః ప్రారంభించి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై టూ వీలర్ వాహనం ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని గమనించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రభుత్వ బడి, మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ బడి లోనే చేర్పించండి అనే మంచి నినాదంతో వినూత్న రీతిలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

## కారేపల్లిలో జవాన్ కు ఘన సన్మానం





**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోగల శ్రీ వెంకటసాయి నగర్ కు చెందిన బిఎస్ఎఫ్ జవాన్ జారె రవికుమార్ ను కాలనీవా సులు మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధం అగు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని, పంజాబ్ సరిహద్దుల్లో పాకి స్తాన్ ముష్కరుల తో యుద్ధం చేసి, విజయవంతంగా సెలవుల పై ఇంటికి వచ్చాడు. కాగా బిఎస్ఎఫ్ జవాన్ గా దేశ రక్షణలో భాగంగా సైన్యంలో పనిచేస్తున్న జారె రవి కుమార్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచాడని, సైనికుడిగా భారత సైన్యంలో పని చేస్తున్న రవి కుమార్ ,వెంకట సాయినగర్ లో తమతో నివసించటం గర్వంగా ఉం దని కాలనీవాసులు అన్నారు. ఈ సందర్భంగా జవాన్ జారె రవికుమార్-మమత దంపతులను వెంకటసాయి నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. శ్రీ వెంకట సాయి నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాందా వతు లక్ష్మణ్, ఈసం భాస్కర్, కమిటీ సభ్యులు ధనసరి సమ్మయ్య, ఉదయం రాజు, చందావతు నాగేశ్వరరావు, గుగులోతు రాంబాబు, దుర్గయ్య, శంకర్, రామకృష్ణ, బొల్లు హనుమంతరావు, ఉండం సాంబశివరావు, జోగా రామారావు, ఈశ్వర్, నాగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.


## ఐత.సుజాత మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం ఎదులా పురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కాలనీ కి చెందిన ఐత.సుజాత,ఈ రోజు తెల్లవారుజా మున అనారోగ్య కారణాలతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతిచెందిం ది. కాగా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ కాలనీ నందు మృతదేహాన్ని సందర్శిం చి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థిం చారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉం టుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య, అబ్దుల్, ఉపేందర్,వెంకన్న, శ్రీను,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో విద్యార్థులకు స్వాగత కార్యక్రమం

- ఎంఈఓ జయరాజు



**కారేపల్లి, జూన్ 11, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు స్వాగతం పలికే కార్యక్రమం నేడు గురువారం ఉదయం 8:45 నిమిషాలకు ప్రభుత్వ పాఠశాల కారేపల్లి (గ్రంథాలయం దగ్గర ఉన్న పాఠశాల) లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని ఎంఈఓ జయరాజు బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సింగరేణి మండల స్పెషల్ ఆఫీసర్ కె.నవీన్ బాబు , అదేవిధంగా సింగరేణి మండల అధికారులు, పాఠశాల విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావలసిందిగా మండల విద్యాశాఖ అధికారి జయరాజు అన్నారు . ఈ కార్యక్రమం అనంతరం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించబడునని ఆయన తెలిపారు.

## పలు రోడ్లను పరిశీలించిన ఇంజనీరింగ్ ఇ ఇ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఇంజనీరింగ్ విజిట్ లో భాగంగా 4 డివిజన్ లో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డుని ఇఇ డిప్యూటీ ఇ ఇ పరిశీలించారు.మల్లెమడుగు స్కూల్లో గ్రావెల్ ఎంతవరకు తోలేరు ఎక్కడెక్కడ చదువుతున్నారనేది ఇ ఇ డిప్యూటీ ఇ ఇ ను పరిశీలించారు.ఆరో డివిజన్ రసపాక హోటల్ పక్కన నిర్మాణం అవుతున్న సిసి రోడ్ ని ఇ ఇ పరిశీలించారు.హార్టికల్చర్ ఆఫీసర్ రాజేంద్రనగర్ పార్క్ లకారం ట్యాంక్ బండ్ ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి మెయిన్ డివైడర్లను పరిశీలించి పార్కును ఎలా మెయింటైన్ చేస్తున్నారు డివైడర్లు మొక్కల మధ్యలో ఉన్న చెత్తని తొలగిస్తున్నారా లేదా అనేది పరిశీలించారు.17,19,27,32,35 డివిజన్లో వీధిలైట్లు పనిచేయని వాటి చెక్ చేసి రిపేర్ అయ్యే వాటిని రిపేర్ చేసి రిపేర్ కానీ వాటి ప్లేస్ లో కొత్త లైట్లు అమర్చడం జరుగుతుంది.రైల్వే స్టేషన్ రోడ్డు వైన్డింగ్ లో భాగంగా కూల్చిన భవనాల వ్యర్థాలను ( డిబ్రిస్ ) ని క్లియర్ చేయడం జరుగుతుంది. రాతిదర్వాజ వద్ద శిథిలావస్థలో ఉన్న భవన నిర్మాణాన్ని కూల్చి వేయడం జరుగుతుందని అన్నారు.

# అడ్వాన్స్ ఆస్టియో ఆర్థరైటిస్తో బాధపడుతున్న 63 సంవత్సరాల మహిళకు రోబోటిక్ బైలేటరల్ మోకాలి మార్పిడి

- సరికొత్త జీవితాన్ని అందించిన యశోద హాస్పిటల్స్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక దీర్ఘకాలికంగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్తో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 63 ఏళ్ల మహిళ శ్రీమతి సత్యవతి జోనిబోయినాకు ద్విపార్శ్వ రోబోటిక్ టోటల్ ని రీప్లేస్మెంట్ విజయవంతంగా పూర్తి చేసినట్లు యశోద హాస్పిటల్స్ గర్వంగా ప్రకటించింది . దీర్ఘకాలిక ద్విపార్శ్వ మోకాలి నొప్పి , కీళ్ల దృఢత్వం, నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలతో శ్రీమతి సత్యవతి యశోద హాస్పిటల్స్కు వచ్చారు . ఇది ఆమె రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసింది . క్లినికల్ పరీక్షలు, డయాగ్నస్టిక్ ఇమేజింగ్ రెండు మోకాళ్లలో అధునాతన ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు నిర్ధారించాయి , దీనితో ఆమెకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవసరమని డాక్టర్లు నిర్ధారించారు . ఈ ప్రక్రియను మే 10, 2025 న చీఫ్ కన్సల్టెంట్ , ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని మరియు బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా & రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ రవీష్ అజ్మీరా అదునాతన స్మిత్ & నెఫ్యూ సి ఓ ఆర్ ఐ రోబోటిక్ సిస్టమ్ను ఉపయోగించి నిర్వహించారు. ఉన్నతమైన మన్నిక మరియు తక్కువ బరువు కలిగిన ఆక్సీనియం ప్రొస్థెసిస్ ఇంప్లాంట్లను ఈ సర్జరీలో ఉపయోగించారు. రోబోటిక్ కీళ్ల మార్పిడి బోన్ కట్స్ మరియు అమరికలో గతంలో ఎన్నడూ లేనంత ఖచ్చితంగా చేయడానికి వీలవుతుంది , ఇది కీళ్ల జీవితకాలం, రోగి జీవనశైలిని మెరుగుపరచడంలో కీలకం . సత్యవతి కేసు ఆధునిక పద్ధతులు , ముందస్తు రోగ నిర్ధారణ, నిపుణుల సంరక్షణతో కలిపితే , తిరిగి నడవడం మరియు జీవన నాణ్యతను అత్యుత్తమంగా ఎలా పునరుద్ధరించగలవో రుజువు చేస్తుంది" అని యశోద హాస్పిటల్స్ హిప్, మోకాలి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని ఎం ఎస్, ఎం సి హెచ్ (ఆర్థో, యూ కే ) మరియు బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా & రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ రవీష్ అజ్మీరా అన్నారు . సర్జరీ తర్వాత , పేషెంట్ కు క్వాడ్రిసెప్స్ మరియు హామ్ స్టింగ్ బలోపేతం , మోకాలి ఆర్ఓఎం వ్యాయామాలు మరియు వాకర్ సహాయంతో నడిపించడం మరియు అంకితమైన న ఫిజియోథెరపీ లభించింది . వీటి వలన త్వరగా లేచి నడవడమే కాకుండా అత్యంత తక్కువ సమయంలోనే నొప్పి కూడా తగ్గడంతో ఆరోగ్యమైన స్థితిలో ఆమె డిశ్చార్జ్ చేయబడ్డారు . విజయవంతంగా నిర్వహించిన ఈ సర్జరీ ఆర్థోపెడిక్ విభాగంలో యశోద హాస్పిటల్స్ యొక్క నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది . కీళ్ల రుగ్మతలతో బాధపడుతున్న పేషింట్లకు రోబోటిక్ సర్జరీ , కంప్యూటర్ నావిగేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుంది . యశోద హాస్పిటల్స్ గురించి గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు ( సికింద్రాబాద్ , సోమాజిగూడ మరియు మలకేట్ , హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ . వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే , అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధి సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారత దేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్ లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

## సాంకేతికత జోడిస్తేనే అధిక దిగుబడులు సాధ్యం



**పాలేరు జూన్ 11 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం నాయకన్ గూడెం క్లస్టర్ లోని భగత్వీడు గ్రామంలో బుధవారం రోజున 'వికసిత్ కృషి సంకల్ప అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ పంటలలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ పద్మావతి అవగాహన కల్పించారు. వరిలో వచ్చిన నూతన వరి వంగడాల గురించి, దోమ, ఆకు చుట్టు మరియు ఎండాకు తెగులు కోసం చేపట్టవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. కలుపు నివారణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి కూడా విశదీకరించారు. కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ పబ్బ అక్షిత్ రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, పీఎం కిసాన్ మాన్ధాన్ యోజన, పీఎం ఫసల్ బీమా యోజన గురించి వివరించారు. కె.వి.కె ప్రోగ్రాం అసిస్టెంట్ ఏ. నరేష్ వరిలో భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను ఉపయోగించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి వాణి పచ్చిరొట్ట పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త సి.హెచ్. పద్మావతి, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ పి. అక్షిత్, కె వి కె ప్రోగ్రాం అసిస్టెంట్ నరేష్, మండల వ్యవసాయ అధికారి వాణి, ఏఈవోలు సౌమ్య, ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో బిఎస్పీ కన్వీనర్ గంధం వంశీకి వీడ్కోలు

- తరలి వచ్చిన స్నేహితులు, బంధువులు





**బోనకల్, జూన్ 11, (ప్రజాజ్యోతి ):** ప్రమాధవశాత్తు ఇంటి మెట్లపై నుంచి జారీ పడి యువకుడు మృతి చెందిన ఘటన ఖమ్మం పట్టణంలో చోటుచేసుకుంది, స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికీ చెందిన గంధం సుందర్ రావు యేసమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు గంధం వంశీ(28)మధిర నియోజకవర్గ బీఎస్పీ కన్వీనర్ గా పనిచేస్తున్నాడు, గత సంవత్సరం క్రితం వివాహం చేసుకుని ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, బుధవారం ఉదయం కళ్ళు తిరిగినట్లు ఉండి క్రిందకు దిగి వస్తున్న క్రమంలో మెట్లపై నుంచి ఒక్కసారి కుప్పకూలిపోయాడు, మెట్లపై బలంగ పడిపోవడంతో ముక్కుకు, నోటికి, ఛాతీపై భాగంలో బలంగా దెబ్బతగిలి తీవ్ర రక్త స్రావం కావడంతో వంశీ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం ఇంటికి తరలించారు. వంశీకి మూడు నెలల కుమారుడు, భార్య ఉన్నారు, చేతికొచ్చిన కుమారుడు చనిపోయాడన్న వార్త విన్న వంశీ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గార్లపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వంశీ మృతీ పట్ల కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, బీఎస్పీ నాయకులూ దారెల్లి రమేష్, అంతోటి శివ పలువురు తమ విచారం వ్యక్తం చేశారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం వడ్డించాలి

- కూసుమంచి ఎం ఈ ఓ రాయల వీరస్వామి



**పాలేరు జూన్ 11 ప్రజా జ్యోతి** శుచి, శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా వడ్డించాలని మండల విద్యాధికారి రాయల వీరస్వామి అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్, ప్రధానోపాధ్యాయులకు వేరువేరుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా అన్నారు. వంట పాత్రలను వేడి నీటితో కడ గాలని తెలిపారు. తాజా కూరగాయలను , ఆకుకూరలను వంటలు వాడా లని తెలిపారు. రానున్నది వర్షాకాలం కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా l అన్ని సౌకర్యాలు ఏ ర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించు ట కు అందరూ తోడ్పడాలని ప్రధానోపాధ్యాయుల సూచించారు. గత సంవ త్స రం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అం దించాలని ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పాపారావు , సీఆర్పీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన అరెకుల సంక్షేమ సంఘం ప్రముఖులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను అరె కుల సంక్షేమ సంఘం ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎంపీ రవిచంద్రను సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, కన్వీనర్ జెండా రాజేష్, ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు, కో-ఆర్డినేటర్ కౌధాకారి నర్సింగరావు తదితర ప్రముఖులు బుధవారం హైదరాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో బాగా వెనుకబడిపోయామని, తమ సంక్షేమానికి, ఉన్నతికి చేయూత అందించాల్సిందిగా వినతిపత్రంలో ఎంపీ వద్దిరాజును కోరారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు



**పాలేరు జూన్ 11 ప్రజా జ్యోతి** కూసుమంచి ఉన్నత పాఠశాల ఉపాధ్యా యు లు మరియు ప్రధానోపా ధ్యాయు లు ఈరోజు బడి బాటలో భాగంగా కూసు మంచి మండలంలోని ధర్మ తండా మరియు కూసుమంచి పరిధిలోగల డబు ల్ బెడ్ రూమ్ యందు కూసుమంచి సెంటర్ నుండి నెలకొండపల్లి రోడ్ లో గల ఎస్సీ కాలనీ హ్యాబిటేషన్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం ది. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను కార్యక్రమాలను తల్లిదండ్రులకే చర్చించి పాఠశాల యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలో కంటే మెరుగైన సౌకర్యాలు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు అంతే కాకుండా ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఖమ్మం నగరంలో చదువుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరస్వామి ఉపాధ్యాయులు జుబేదా శ్రీలక్షి రాజ్యలక్షి సామ్యా సార్ అదేవిధంగా కూసుమంచే ఎస్సీ కాలనీ పాఠశాల యందు ఉపాధ్యాయులు భాస్కర్ గారు స్వరూప ,అనిత, విజయ్ కుమారి సిఆర్పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.